




# ఆకాంక్ష


T/TG/2024/0523/7229/1544
తెలుగు సంచలన దిన పత్రిక








పబ్లిష్ : తెలంగాణ | మంగళవారం 17 -06-2025 | సంపుటి : 01 సంచిక :188 | ఎడిటర్ : పెనుగొండ సతీష్ | పేజీలు : 08 | వెల : 05 రూ /-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijambad, rajana sirisilla




## నేటినుంచే రైతుభరోసా అందచేత

### తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త

- రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ





**హైదరాబాద్,జూన్16(ఆర్ఎన్ఎ):** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు.

మిగతాది 2 లో...

## ఎన్ని కేసులు పెట్టిన అభయపడేది లేదు

### ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో

### ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం

### నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం

### తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్



**హైదరాబాద్,జూన్16(ఆర్ఎన్ఎ):** సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే భయపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ రేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ



మిగతాది 2 లో...

## కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

### ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని వివరణ

### విచారణ వాయిదా వేసిన కోర్టు



**హైదరాబాద్, జూన్16 (ఆర్ఎన్):** తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళీనాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు

మిగతాది 2 లో...

## రిపోర్టర్లను బెదిరించిన ఝాన్సీరెడ్డి

### మేం పిలిస్తే తప్ప రావొద్దని హెచ్చరిక..



**మహబూబాబాద్ జూన్16 (ఆర్ఎన్):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు అధికార పార్టీ నేతలను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. అయితే దీనిపై కవర్ చేసేందుకు వెళ్లిన రిపోర్టులు కవర్ చేస్తుండగా, సదరు నాయకులు మాత్రం ఇదంతా ఎందుకు కవర్ చేస్తున్నారనంటూ ఫైర్ అవుతున్నారు. ఈక్రమంలోనే మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్తగారు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి రెచ్చిపోయారు. రిపోర్టర్లకు ఆమె స్వయంగా కాల్స్ చేసి.. " మా పార్టీ మీటింగ్‌లకు మీరు రావద్దు.. మా పార్టీ కార్యక్రమాలకు మేం పిలిచినప్పుడు మాత్రమే రావాలి. లేకపోతే మా కార్యకర్తలతో కొట్టిస్తాం. పోలీసులతో అరెస్టు చేయిస్తాం" అంటూ హెచ్చరించారు. ఇటీవల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే యశస్విని

మిగతాది 2 లో...

## బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

### సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం

### రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

### రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి

**రంగారెడ్డి,జూన్16(ఆర్ఎన్ఎ):** రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు.
యూనివర్సిటీ ఆడిటోరియం




మిగతాది 2 లో...

## కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు

### ఎంతమాత్రం ఇది పనికి వచ్చే ప్రాజెక్ట్ కాదు

### గతంలోనే దీనిపై బిజెపి స్పష్టత ఇచ్చింది

### నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక కూడా తెలిపింది

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,జూన్16(ఆర్ఎన్ఎ):** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.



దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు.

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణనకు:నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

**న్యూఢిల్లీ,జూన్16(ఆర్ఎన్ఎ):** దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింపు ప్రక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలకు సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్



కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొన్ని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభా లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది. మంచు ఎక్కువగా ఉండే

మిగతాది 2 లో...


# రిపోర్టర్లను బెదిరించిన ఝాన్సీరెడ్డి

రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నది. వారిని మొహం పట్టుకుని హామీలు ఎప్పుడు అమలు చేస్తారని నిలదీస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు తిరగబడుతున్న దృశ్యాన్ని కవర్ చేస్తున్న నేపథ్యంలో రిపోర్టలకు కాల్స్ చేసి బెదిరింపులకు దిగారు. దీనిపై మీడియా వర్గాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల అధికారిక కార్యక్రమాలను కవర్ చేసేందుకు రిపోర్టర్లకు పూర్తి హక్కు ఉంటుందని.. అలాంటి సమయంలో ప్రెస్ ప్రతినిధులను బెదిరించడమేంటని ప్రశ్నిస్తున్నాయి.


# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్

**హైదరాబాద్, జూన్16 (ఆర్ఎన్):**
తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలో ని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది

# దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణనకు



'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూర్తి చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ, స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణననూ చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిటల్ రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే తమ వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యంత కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.



# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం

**రంగారెడ్డి,జూన్16(ఆర్ఎన్ఎ):**
రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేళ్లు కోలుకోలేనిదన్నారు వాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. రైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్సిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్బంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు

# నేటినుంచే రైతుభరోసా అందచేత





ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట నొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ప్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని చెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన మండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని మాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# ఎన్ని కేసులు పెట్టిన ఆభయపడేది లేదు

భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ఫార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా–ఈ రేస్‌పై నేనేదో తప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్ముంటే చర్చపెట్టు అసెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ముందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు నడుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ముందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ పరీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ విచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని చెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి నుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా నిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే.. ÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. కుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ప్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ చెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన చేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే



ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు పిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్. మిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ఎట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం సర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. మనమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు చెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా ఉండి.. తెలంగాణ రాష్టాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్టాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. నాకు దక్కనిది ఎవరికీ దక్కద్దు అన్నట్టు.. నాకు జరిగింది నీకు జరగాలి అన్నట్లుగా జైలులో పెట్టాలన్నదే షోకు. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు ఇప్పటికే.. వస్తే పెడితే జైలులో పెట్టుకొమ్మని చెప్పాను. పదిహేను రోజులు రెస్ట్ తీసుకొని వస్తానని చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా.. తప్పు చేయలేదు.. తలదించుకునే పని ఎంతమాత్రం చేయలేదు. తెలంగాణ ప్రతిష్టను పెంచే పని చేశాం. తెలంగాణ ప్రతిష్టను ఆకాశం స్థాయికి తీసుకెళ్లాం తప్పా తప్పు చేయలేదు. అది కాళేశ్వరం ప్రాజెక్టు కావొచ్చు.. ఫార్ములా ఈ కావొచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.



## పాఠశాల ఆవరణలోనే పుస్తకాల అమ్మకాలు



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలోని సంజయ్ గాంధీనగర్‌లో ఉన్న శ్రీ చైతన్య హై స్కూల్ గ్లోబల్ ఎడ్జ్ క్యాంపస్‌లో పాఠశాల ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు అమ్మకం జరుగుతుండటంపై డివైఎఫ్ఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ తనిఖీలు లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, సహాయ కార్యదర్శి అట్లా శివకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులపై బలవంతపు కొనుగోళ్ల ఒత్తిడి పెడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో అనుమతుల్లేదంటూ ప్రభుత్వమే పేర్కొన్న బిల్డింగ్‌లో ఇప్పుడు అనుమతులు ఉన్నట్లు ఎంఈఓ చెబుతుండడం సందేహాలు కలిగిస్తోందని విమర్శించారు.ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాల ఆవరణలో పుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య హై స్కూల్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిల విడుదలపై తక్షణ చర్య తీసుకోవాలి...

పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. నాణ్యమైన విద్యకు నోచే విధంగా ప్రభుత్వమే ప్రవేశపెట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (%దీూూ%) పథకం కింద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ప్రవేటు పాఠశాలల్లో చేరినా... గత మూడు సంవత్సరాలుగా బకాయిలు విడుదల కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నిధుల ఆలస్యంగా విడుదల కారణంగా... విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాలల యాజమాన్యాలు బకాయిలు వస్తాయనే నమ్మకంతో విద్య అందిస్తుండగా, బడ్జెట్ రాకపోవడంతో వారు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసే పరిస్థితి ఏర్పడుతోంది.చాలామంది విద్యార్థులు ఈ కారణంగా చదువు మానేసే పరిస్థితి తలెత్తుతోందని ఈ నేపథ్యంలో తక్షణమే పెండింగ్ లో ఉన్న నిధులు విడుదల చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

## సూపర్ మార్కెట్ లలో తనిఖీలు నిర్వహించిన నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నేడు సన్ సిటీ, బండ్లగూడ, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లోని సూపర్ మార్కెట్స్ లలో కన్స్యూమర్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ చంద్ర శేకర్ గౌడ్ తన సిబ్బంది తో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కొన్ని వస్తువుల్లో నాణ్యత లేదని, కొన్ని వస్తువులను అధికరేట్లను వికరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీని తో సూపర్ మార్కెట్స్ యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్టు చంద్ర శేకర్గౌడ్ తెలిపారు. ప్రజలు వస్తువుల కొనుగోలు చేసే సందర్భంలో వాటి తయారీ తేదీ దాని విలువ వాడుకొనే చివరి డేట్ లను కూడా చూసుకొని కొనాలని ఆయన సూచించారు. త్వరలో రాష్ట్రంలో వినియోగదారుల వస్తువులు, వాటి కొనుగోలు, నాణ్యత మొదలగు వాటి పై వినియోగదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వ హించ బోతున్నట్లు చంద్ర శేకర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్చార్జ్ భుపేష్ సాగర్, వైస్ చర్మెన్ పలారం నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ చౌకైన రీఛార్జ్ ప్లాన్..




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : ప్రైవేట్ టెలికాం కంపెనీలతో పోటీ పడటానికి ప్రభుత్వ టెలికాం సంస్థ %దీూచీూ% ఒకదాని తర్వాత ఒకటి చౌకైన, ఎక్కువ ప్రయోజనాలతో కూడిన ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలోనే కంపెనీ ఇప్పుడు మరో కొత్త ప్లాన్‌ను ప్రవేశ పెట్టింది. ఈ ప్లాన్ లో కాలింగ్, డేటా ప్రయోజనాలు ఉంటాయి. అంతేకాకుండా దాదాపు 80 రోజుల దీర్ఘకాల చెల్లుబాటుతో వస్తుంది. ఇప్పుడు ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ గురించి పూర్తిగా చూద్దాం.బిఎస్ఎన్ఎల్ కంపెనీ రూ. 485 ప్లాన్‌ను తీసుకొచ్చింది.ఈ ప్లాన్ లో ప్రతిరోజూ 2%+దీ% హై-స్పీడ్ డేటాను పొందొచ్చు. అంతేకాకుండా ఈ ప్లాన్ అపరిమిత కాలింగ్ సౌకర్యాన్ని కూడా అందిస్తోంది. అంటే రోజంతా కావలసినంత మాట్లాడవచ్చు. దీనితో పాటు బిఎస్ఎన్ఎల్ ఈ ప్లాన్ 100 ఉచిత %ూమీూ%లను కూడా అందిస్తోంది. అంటే.. డేటా, కాలింగ్‌తో పాటు సాధారణ %ూమీూ%లను కూడా పంపవచ్చు. ఈ బిఎస్ఎన్ఎల్ ప్లాన్ ఎక్కువ డేటాను ఉపయోగించేవారికి, రీఛార్జ్ ప్లాన్ చేసుకోవడానికి బడ్జెట్ దాదాపు రూ. 500 మాత్రమే ఉంటె ఈ ప్లాన్ ఉత్తమ ఎంపిక కావచ్చు. ప్రైవేట్ టెలికాం కంపెనీల ప్లాన్‌లో ఈ ప్రయోజనాలన్నింటినీ కోరుకుంటే కనీసం రూ. 600 ఖర్చు చేయాల్సి ఉంటుంది.

## డిసెంబర్ నాటికి జడ్పీ పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలి...



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : డిసెంబర్ నాటికి రామగుండంలోని జెడ్పీ పాఠశాల నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రామగుండం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్టిపిసి సి.ఎస్.ఆర్ నిధులతో చేపట్టిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్టిపిసీ సీఎస్ఆర్ నిధుల కింద అదనపు తరగతి గదులు మంజూరు చేయడం జరిగిందని, 7 హై స్కూల్ అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు ప్రారంభించామని అన్నారు. డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలని, తరగతి గదిలో నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పకడ్బందీగా పాటించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పంచాయతీ రాజ్ డీఈ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేహదానాలకు వృద్ధ దంపతుల అంగీకారం

- వినూత్నంగా వృద్ధ దంపతుల పుట్టిన రోజు వేడుకలు
- అభినందించిన ఆర్టీసీ మాజీ చైర్మన్ సోమారపు
- అభినందన పత్రాన్ని అందజేసిన సదాశయ ఫౌండేషన్



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : గోదావరిఖని శారద నగర్ కు చెందిన మాజీ ప్రభుత్వ ఉద్యోగి లైశెట్టి రాజయ్య-మధురమ్మ వృద్ధ దంపతులు ఆదివారం రాత్రి వినూత్నంగా వారి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. తమ మరణానంతరం దేహాలను మెడికల్ కాలేజీలకు దానం చేస్తామని ఈ సందర్భంగా అంగీకారాన్ని ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం మాజీ ఎమ్మెల్యే, ఆర్టీసీ సంస్థ మాజీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ... నాకు మామగారు, నగరంలో అందరికీ ఎల్.రాజయ్యగా సుపరిచితులని, 88 సంవత్సరాల వయసున్న రాజయ్యతోపాటు వారి సతీమణి కూడా దేహాదానం చేస్తామని తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదని, వీరి నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా, కవిగా, పర్యావరణ ప్రియుడిగా అనేక ఆదర్శవంతమైన సేవనందించిన రాజయ్య, వైద్య విద్యార్థుల పరిశోధన కోసం తమ దేహాలను దానం చేస్తామని ముందుకు రావడం గొప్ప విషయం అన్నారు. పలువురు వక్తలు ఎల్.రాజయ్య సేవలను కొనియాడారు. అనంతరం దంపతులను సోమారపు సత్యనారాయణ శాలువాలతో సత్కరించారు. దంపతులతో కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించారు. దంపతులకు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేహదాన అభినందన పత్రాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు, జిల్లా మహిళా శాఖ అధ్యక్షురాలు వెల్ది కవిత అనంతరాములు, మగువ లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శశికళతోపాటు రాములు, రాజమహేందర్, రాంరెడ్డి, అడ్వకేట్ మధు, రిటైర్డ్ పోలీస్ దేవి లక్ష్మి నరసయ్య, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధి వెంకన్న, శారద నగర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజిరెడ్డి, ప్రతినిధులు సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చుతున్నాం





- 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు...
- మరో 1000 ఇండ్లు త్వరలో మంజూరు చేస్తాం...
- మౌలిక సదుపాయాల తో పక్కా గృహాలు...
- పారదర్శకంగా పంపిణీ
- సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది....
- ఎమ్మెల్యే విజయ రమణ రావు

పెద్దపల్లి(ఆకాంక్ష న్యూస్) : పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం నడుస్తోందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలంలోని నిట్టూర్, తుర్కలమద్దికుంట గ్రామాల్లో సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించిన ఎమ్మెల్యే, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి, ఇంటి నిర్మాణాలకు ముగ్గు వేసి పనులను ప్రారంభించారు. అనంతరం తుర్కలమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు దుస్తులు పంపిణీ చేసి అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 22,500 కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే మూడేళ్లలో మొత్తం 20 లక్షల ఇండ్ల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3,500 ఇండ్లు మంజూరైందని, త్వరలో మరో 1,000 ఇండ్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా మౌలిక సదుపాయాలు లేకుండానే ఇండ్లను ప్రకటించిందని విమర్శించిన ఎమ్మెల్యే, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, కరెంట్ వంటి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి 466 ఇండ్లను లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా ఇళ్లు మంజూరు చేస్తోందని, కక్ష సాధింపు చర్యలకు తావు ఇవ్వకుండా గత ప్రభుత్వ ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు కూడా మార్చకుండా ఇండ్లను అందిస్తున్నామని పేర్కొన్నారు.రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే రూ. 21 వేల కోట్ల రుణమాఫీ చేపట్టినట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలోని రైతులకు రూ. 38 కోట్లు బోనస్ రూపంలో మంజూరు చేయగా, ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికి రూ. 31 కోట్లు చెల్లించామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద ఒక్కో ఎకరానికి రూ. 12,000 అందిస్తున్నామని తెలిపారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 10 లక్షలకు పెంచడం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500కు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం వంటి సంక్షేమ పథకాల అమలుతో ప్రజలకు నూటికి నూరు శాతం మేలు జరుగుతుందని వివరించారు. మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఎనగందుల ప్రదీప్, అరె సంతోష్, బండారు రామూర్తి, కాలబోనా మహందర్, ముత్యాల నరేష్, కోలా అనిల్, గర్నేనిని సంపత్ రావు, నారాయణ, ఆంజనేయ రావు, అర్కూటీ సంతోష్, రాజేశం, వీరన్న, రాజయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.





# ఇజ్రాయెల్‌పై అణుదాడి హామీ ఇవ్వలేదు..

### ఇరాన్ ప్రకటనను ఖండించిన పాకిస్థాన్....

న్యూఢిల్లీ(ఆకాంక్ష న్యూస్) : ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న దాడులు, ప్రతిదాడులతో ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ జనరల్ మొహసిన్ రెజాయి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ తమపై అణుబాంబును ప్రయోగిస్తే.. పాకిస్థాన్ రంగంలోకి దిగి దానిపై న్యూక్లియర్ అటాక్ చేస్తుందని వ్యాఖ్యానించారు. రెజాయి వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ తాజాగా స్పందించింది. రెజాయి వ్యాఖ్యలను పాక్ కొట్టిపారేసింది. ఈ మేరకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ స్పష్టతనిచ్చారు. అణు దాడికి సంబంధించి ఇరాన్‌కు ఎలాంటి హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ.. ఇజ్రాయెల్‌తో జరుగుతున్న విస్తృత వివాదంలో ఇరాన్‌కు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.'ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఇరాన్‌కు మా మద్దతు తెలిపాం. అణుదాడి మాటే ఇవ్వలేదు. అణు ఆయుధాలను కేవలం మా ప్రజలు, మా దేశ రక్షణ కోసం మాత్రమే ఉపయోగిస్తాం' అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ అప్రకటిత అణ్వాయుధాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇది విస్తృత ప్రాంతీయ సంఘర్షణను మరింత పెంచుతుందని వ్యాఖ్యానించారు.ఇరాన్ ప్రభుత్వం అధీనంలోని ఓ టెలివిజన్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెజాయి మాట్లాడుతూ.. 'ఇజ్రాయెల్ మాపై అణుదాడి చేస్తే.. పాకిస్థాన్ ఇజ్రాయెల్‌పై అణుబాంబును ప్రయోగిస్తుంది. ఈ మేరకు పాకిస్థాన్ నుంచి మాకు హామీ ఉంది' అని మొహసిన్ వ్యాఖ్యానించారు. టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్ తదితర దేశాలతో కలిసి ఇస్లామిక్ ఆర్మీని ఏర్పాటు చేయాలని మొహసిన్ ప్రతిపాదించారు. కానీ ఆయా దేశాలు ఇరాన్ యూనిఫామ్ వేసుకోవడానికి సిద్ధంగా లేవని వ్యాఖ్యానించారు. ఒక్క ఇస్లామిక్ దేశమైనా ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపితే రాత్రికి రాత్రే ప్రాంతీయ బలాబలాలు మారిపోతాయన్నారు. కాగా ప్రపంచంలో ప్రస్తుతం అణ్వాయుధాలున్న దేశాల జాబితాలో ఇజ్రాయెల్, పాకిస్థాన్ దేశాలు స్థానం దక్కించుకొన్నాయి. ఈ జాబితాలో ఇప్పటికే అమెరికా, రష్యా, ఫ్రాన్స్, భారత్, ఉత్తర కొరియా ఉన్నాయి.



# రైతులు పంట పొలాల దారులు గల్లంతు

- వర్షాకాలం ముందే కత్తి మీద సామె
- మార్గాలు ముంచెత్తిన మట్టి గుంతల తిప్పలు....
- పట్టించుకోని అధికారులు...
- వృత్తి దినచర్యలో గౌడలు, కూలీలు ఇక్కట్లు....





(రిపోటర్ మహేందర్) ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్) : "రైతే వెన్నెముక" అని అందరూ అంటారు, కానీ ఆ రైతులు వ్యవసాయం చేసేందుకు వెళ్లే దారుల పరిస్థితి చూస్తే శోచించక తప్పదు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామ పరిధిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట పొలాల వద్దకు వెళ్లే మార్గాలు పూర్తిగా చెదిరిపోయి, వర్షాకాలం సమీపిస్తున్న ఈ సమయాన దారులు పచ్చి మట్టి గుంతలతో మారిపోయాయి. గ్రామస్థుల మాటల్లో చెప్పాలంటే, "కత్తి మీద సామె" అన్నట్టుగా మారింది పరిస్థితి. కనీసంగా బైక్ కూడా వెళ్లలేని స్థితి నెలకొంది. ఎస్సీ కాలనీ నుంచి మానేరు వాగు దాకా, వైకుంఠధామం నుండి ఎల్లమ్మ గుడి దాకా, ఊర మర్రిచెట్టు నుంచి గొల్లపల్లి దాకా వెళ్లే దారులు పూర్తిగా నీళ్లలో మునిగి మిగిలింది కేవలం మట్టితో నిండిన ప్రమాదకర మార్గాలు మాత్రమే. ట్రాక్టర్లు చలనం కోల్పోయి బోల్తా పడిన ఘటనలు ఇప్పటికే జరిగాయి. "పండిన పంటల బస్తాలు మోయడమే కష్టం, కూలీలు రావడానికి కూడా భయపడుతున్నారు," అంటూ రైతులు వాపోతున్నారు. ఈ మార్గాల్లో వృత్తిరీత్యా ప్రయాణించే గౌడ కులస్తులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరుకు సాగు, పశువుల మేత, రోజువారి దినచర్యలో భాగంగా ఈ దారులు అత్యంత ముఖ్యమైనవే. ఇప్పుడు ఈ రహదారుల పరిస్థితి తమ జీవితాలకే ప్రమాదమని చెబుతున్నారు. రైతులు పేర్కొంటున్న దానికి ప్రకారం, గత రెండు సంవత్సరాలుగా ఎలాంటి మరమ్మత్తులు జరగలేదు. స్థానికంగా ఉండే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కూడా స్పందించలేదని ఆరోపిస్తున్నారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరై ఉంటే, అవి ఎక్కడ వినియోగించ బడ్డాయన్నది ప్రశ్నగా మిగిలిపోతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరికొద్ది రోజుల్లో వానలు పెరిగితే ఈ దారులన్నీ పూర్తిగా మిగిలేది జలమయం గుంటలే అని అప్పటికి పసుపు, వరి, మిరప వంటి పంటల్ని వ్యవసాయ భూములకు చేర్చడమేకాకుండా తీసుకురావడమూ అసాధ్యమవుతుందని హెచ్చరిస్తున్నారు. రైతులు తమ ధాన్యం అమ్మకానికి మార్కెట్‌కు తీసుకెళ్లలేని పరిస్థితి తలెత్తుతుందని చెబుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి తాత్కాలికంగా అయినా మొరం వేయించి దారుల మరమ్మతులు చేపట్టాలని లేకపోతే వర్షాకాలంలో ఈ మార్గాలు ప్రాణహాని కలిగించే స్థితికి చేరుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "మనుషులు, యంత్రాలు కాదు.. మట్టిలో మునిగిపోయే ప్రయాణాలివి," అని ఓ రైతు ఆవేదనతో తెలిపారు. అదే విధంగా రైతులే కాక, గ్రామస్తుల ఆరోగ్య సమస్యలు, ఆవాసాల తడిసిపోకూడని భయం, పిల్లల చదువు మీద కూడా ప్రభావం పడుతోందని స్థానిక మహిళలు తెలిపారు. "ఇలాగే కొనసాగితే పిల్లల్ని పాఠశాలకు పంపే పరిస్థితి ఉండదని ఒక తల్లి వాపోయింది.

### ఇప్పటికైనా స్పందించండి..!

రైతుల ఆక్రందనను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పట్టించుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాభివృద్ధి మాటలకే పరిమితమవకుండా ఆచరణలోకి రావాలంటున్నారు. ఇది కేవలం పొలాల దారి కాదని%ొ% జీవనదారి అని రైతులు అంటున్నారు.



# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గుడ్ న్యూస్..

## కొత్త నవోదయ విద్యాలయాల ప్రారంభం ఎప్పుడంటే!




తెలంగాణ (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణకు కేంద్రం ఇటీవల మంజూరు చేసిన ఏడు కొత్త నవోదయ విద్యాలయాలను ప్రారంభించేందుకు రాష్ట్ర విద్యాశాఖ సన్నద్ధమైంది ఏడు జవహర్ నవోదయ విద్యాలయాల్లో తరగతులు ప్రారంభించేందుకు ఉన్న అనుకూలతలపై రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జూలై 15 నాటికి అన్ని నవోదయా విద్యాలయాలను ప్రారంభించి క్లాసులు మొదలుపెట్టేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం ఇటీవల మంజూరు చేసిన ఏడు కొత్త నవోదయ విద్యాలయాలను ప్రారంభించేందుకు రాష్ట్ర విద్యాశాఖ సన్నద్ధమైంది ఏడు జవహర్ నవోదయ విద్యాలయాల్లో తరగతులు ప్రారంభించేందుకు ఉన్న అనుకూలతలపై రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ రివ్యూ మీటింగ్‌లో కొత్త నవోదయ విద్యాలయాల ప్రారంభోత్సవానికి కావలసిన మౌలిక సదుపాయాలు బోధన సిబ్బంది జిల్లా అధికారుల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జులై 14 వ తేదీన ఏడు కొత్త నవోదయ విద్యాలయాలను ఘనంగా ప్రారంభించి తరగతులు నిర్వహించేందుకు సిద్ధం కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొత్తగా రాష్ట్రానికి మంజూరైన ఏడు నవోదయ విద్యాలయాలు కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్ నగర్, మేడ్చల్ మల్కాజ్ గిరి, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట లలో ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది జూలై 15 నాటికి క్లాసులు ప్రారంభించేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను విద్యా శాఖ కార్యదర్శి యోగితా రానా ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ వంతులైన విద్యార్థులకు అయా నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాలు కల్పిస్తారు. వారిని స్వాగతించేందుకు, నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సమీక్ష సమావేశంలో నిర్ణయించారు.

# ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్‌లో హై టెన్షన్..
# అటవీశాఖ అధికారులపైకి తిరగబడ్డ గిరిజనులు!



ములుగు ఆకాంక్ష : ములుగు జిల్లా ఏటూరునాగారం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా రణరంగంగా మారింది. అడవుల్లో గుడిసెలు వేసుకున్న ఆదివాసీలు అటవీ శాఖ సిబ్బంది పైకి కారం, కర్రలు, కొడవళ్ళతో తిరగ బడ్డారు. గుడిసెలు తొలగించేందుకు ప్రయత్నించిన సిబ్బందిపై శివమెత్తారు. ఆదివాసీలు, అటవీశాఖ సిబ్బంది మధ్య పోపులాటతో ఒక్కసారిగా హైటెన్షన్ వాతావరణం చోటుచేసుకుంది. ఖరీఫ్ సీజన్ ఆరంభమవుతుందంటె పోడు భూముల వద్ద గొడవలు, అటవీశాఖ అధికారులు పోడు రైతుల మధ్య ఘర్షణ వాతావరణం కామన్‌గా చూస్తుంటాం. కానీ ఇప్పుడు ఏకంగా కొందరు గిరిజనులు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో నివాస గృహాలను ఏర్పాటు చేసుకున్నారు. ఆ నివాస గృహాలను తొలగించడం కోసం అటవీశాఖ అధికారులు చేసిన ప్రయత్నం పచ్చటి అడవినిరణరంగంగా మార్చింది. వివరాల్లోకి వెళితే.. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని రొయ్యూరు,చల్పాక గ్రామాల మధ్య రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సుమారు 45 మంది ఆదివాసీలు నివాస గృహాలు ఏర్పాటు చేసుకున్నారు. రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో నివాసగృహాలు ఏర్పాటు చేసుకోవడం నేరమని సూచించిన అటవీశాఖ అధికారులు ఇప్పటికే పలు సందర్భాలలో వారికి నోటీసులు ఇచ్చారు. కాలీ చేసి వెళ్ళాలని ఆదేశించారు. కానీ ఇల్లు లేని తాము ఇక్కడే ఉంటామని గిరిజనులంతా భీష్మించుక కూర్చున్నారు. ఇక్కడి నుండి కదలాలంటే తమకు మరో మార్గం చూపాలని, ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎన్ని నోటీసులు వచ్చినా ఎన్నిసార్లు హెచ్చరించిన అక్కడినుండి వెళ్లకపోవడంతో సోమవారం ఉదయం అటవీశాఖ అధికారులు, పోలీసుల సహాయంతో వెళ్లి గూడెం కాళీ చేయించే ప్రయత్నం చేశారు. జేసిబీలు, డోజర్ల సహాయంతో వాళ్ళ గుడిసెలు నీలమట్టం చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, స్థానికుల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కర్రలు, కారం పొట్లాలు, కొడవళ్లతో తిరగబడ్డ గిరిజనులు జెసిబిలను అక్కడినుంచి ఉరికించారు.. అటవీశాఖ అధికారులపై తిరగబడ్డారు. వారిపై కారం చల్లి పరుగులు పెట్టించారు. అయితే రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఇలా నిర్మాణాల చేపట్టడం నేరమంటున్న అటవీశాఖ అధికారులు వెంటనే ఖాళీ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికే పలుదాఫాలు నోటీసులు ఇచ్చి వారిని నచ్చజెప్పి ఖాళీ చేయించడానికి ప్రయత్నించినా వినకుండా తమ పైన కర్రలు, కారం, కొడవళ్ళతో దాడిచేసి గాయపరిచారని ఆరోపించారు. విధులకు ఆటంకం కలిగించి గాయపరిచిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం...



ఓదెల,పెద్దపల్లి (ఆకాంక్ష న్యూస్): ఓదెల మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి జారీ చేసిన నోటీసులను తీవ్రంగా ఖండిస్తూ తీవ్ర నిరసన వ్యక్తమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకులు విరుచుకుపడ్డారు. నిరసనలో భాగంగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగొని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, "ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఎలాంటి అవినీతి చోటుచేసుకోలేదన్న స్పష్టత ఉన్నా, కేటీఆర్‌ను విచారించడమే చట్టవ్యతిరేకం. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్య," అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూ, ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతే దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ నేతలపై కుట్రలు, అక్రమ కేసులు నమోదు చేస్తోందని ఆరోపించారు. "ఇలాంటి కుట్రలతో మమ్మల్ని భయపెట్టలేరు. ప్రజలు ఈ కుట్రల్ని గమనిస్తున్నారు. ప్రజాధనం కోసం, నిజం కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది," అని శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, జాగృతి మండల అధ్యక్షుడు జోంగోని వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పోలోజు రమేష్, మాజీ మార్కెట్ డైరెక్టర్ నరేష్, యువత నాయకులు మెరుగు మణికంఠ, పిట్టల అరుణ్ కుమార్, మద్దూరి కుమారస్వామి, గడ్డం అజయ్, గడ్డం శ్యామ్, జీల రాజు వినయ్, కొండ్ర రవి తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కాలేజీల్లో మూడేళ్లలోగా వసతుల నిర్మాణం: సిఎం రేవంత్ రెడ్డి




హైదరాబాద్(ఆకాంక్ష న్యూస్) : అన్ని కాలేజీల్లో మూడేళ్లలోగా వసతుల నిర్మాణం పూర్తవ్వాలని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఖాళీల భర్తీ, సిబ్బంది ప్రమోషన్లపై సిఎం సమీక్ష నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 34 మెడికల్ కాలేజీల్లో పూర్తిస్థాయి వసతులు ఉండాలంటూ ప్రతి కాలేజీని క్షేత్ర స్థాయిలో పరిశీలించేందుకు ఇందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను వెంటనే తయారు చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరాలు, నిధుల వివరాలతో నివేదిక ఇవ్వాలని సూచించారు. అనుబంధ ఆస్పత్రుల్లో పరికరాలు, పడకలు పెంచాలని అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ అనుమతులకు తాను చొరవ తీసుకుంటానని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జైలుకు పోవాలని కేటీఆర్ కు కుతూహలంగా ఉంది: సీతక్క



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : ఫార్ములా-ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం ఏసీబీ విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన తాను విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వస్తానని.. అవసరమైతే జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి సీతక్క కెటిఆర్‌పై విమర్శలు గుప్పించారు. కేటీఆర్ కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉందని సెటైర్లు వేశారు. కేటీఆర్ అందుకే సిఎంను రెచ్చగొడుతున్నారని పేర్కొన్నారు. కేటీఆర్,కవితకు మధ్య పోటీ నెలకొందని అన్నారు. కవిత జైలుకు పోయివచ్చి బిపి ఎజెండా ఎత్తుకుందని.. ఇప్పుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్లి కొత్త వ్యూహాలు రచించే ఆలోచన చేస్తున్నారని చెప్పారు. ఏదో ఆశించే కేటీఆర్ జైలుకు వెళ్తా అని అంటున్నారని విమర్శించారు.

# జస్ట్ రూ.1300కే మీ బట్టతలపై ఒత్తైన జుట్టు



ఆకాంక్ష : మనుషులకు జుట్టు అంటే ఎంత మోజో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. కొంతమంది అయితే ప్రాణం పోతుందన్నా బాధపడరు కానీ.. జుట్టు ఊడిపోతుంది అంటే తెగ దిగులుపడతారు. జుట్టు ఊడిపోయిన వారి బాధ అయితే అబ్బో వేరే లెవల్.. ఇలాంటి వారిని టార్గెట్ చేసింది ఢిల్లీ ముఠా. హైదరాబాద్ పాతబస్తీ ఖులీ కుతుబ్‌షాహీ స్టేడియంలో బట్టతలపై జుట్టు మొలిపిస్తామంటూ ఢిల్లీకి చెందిన సల్మాన్ దిల్లీవాలా గ్యాంగ్ మరోసారి ప్రజలను మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జడిబుడి పేరిట ఈ స్కామ్‌కు తెరలేపారు. తలపై జుట్టు రావడం ఖాయమంటూ రెండు రోజుల పాటు ప్రచారం దంచారు. శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున జనం గుండు చేయించుకుని పాతబస్తీలోని స్టేడియానికి చేరుకున్నారు. రిజిస్ట్రేషన్ కోసం రూ.700.. నూనె తలకు రాసేందుకు మరో రూ.600 చొప్పున ఒక్కో వ్యక్తి వద్ద నుంచి మొత్తం రూ.1300 వసూలు చేశారు. చెట్టు నుంచి తయారుచేసిన ప్రత్యేక నూనెను తలపై రాస్తే మూడు నెలల్లో ఒత్తయిన జుట్టు వస్తుందని నమ్మబలికారు. సామాజిక మాధ్యామాల్లో ప్రచారం చేయడంతో రెండు రోజుల్లోనే 5,000-6,000 మంది ఈ శిబిరానికి హాజరయ్యారు. గతంలో ఇదే సల్మాన్ గ్యాంగ్ ఉప్పల్, పాతబస్తీ ప్రాంతాల్లో కూడా ఈ తరహా మోసాలు చేసింది. అప్పుడు బాధితుల ఫిర్యాదుతో పోలీసులు చర్యలు తీసుకుని కేసు నమోదు చేశారు. కానీ ఇప్పుడు మళ్లీ పాతబస్తీలో శిబిరం నిర్వహించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "మాకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. అయితే ఈ వ్యవహారంపై మాకు సమాచారం వచ్చింది. తగిన చర్యలు తీసుకుంటాం" అని ఈ ఘటనపై స్పందించిన హుస్సేనిఆలం పోలీసులు తెలిపారు. ప్రజలు ఇలాంటి మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని.. ధృవీకరించని వైద్య పద్ధతులను నమ్మి మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు.

# రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి విఘ్నాలు రాకుండా రక్షించాలి:కేశినేని వెంకట్

### లేబర్ కాలనీ మైదానంలో దూండీ గణేష్ విగ్రహ శంఖుస్థాపన మహోత్సవ కార్యక్రమం

### ముఖ్యఅతిథులుగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్



**విజయవాడ, ఆకాంక్ష :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి రాజధాని నిర్మాణానికి, రాష్ట్రాభివృద్ధికి ఎలాంటి విఘ్నాలు రాకుండా ఆ విఘ్నాధిపతి కాపాడాలని , రాష్ట్ర ప్రజలందరిపై ఆ మహా గణపతి ఆశీస్సులు వుండాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) తనయుడు కేశినేని వెంకట్ కోరుకున్నారు. దూండి గణేష సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు సోమవారం జరిగిన శంఖుస్థాపన మహోత్సవానికి కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. వీరికి దూండీ గణేష సేవాసమితి వ్యవస్థాపన అధ్యక్షుడు దూండీ రాకేష్ తో పాటు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహ ఏర్పాటుకు కేశినేని వెంకట్, సినీ నటుడు సుమన్ పూజ కార్యక్రమాలు నిర్వహించిన కొబ్బరికాయులు కొట్టి శంకుస్థాపన చేయటంతోపాటు షెడ్డు నిర్మాణానికి కర్ర పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేని విధంగా 72 అడుగల మహా మట్టి గణపతి విగ్రహం రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేయటం ప్రజలందరి అదృష్టమన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమం లో సినీ నటుడు సుమన్ తో కలిసి పాల్గొనటం చాలా సంతోషంగా వుందన్నారు. వినాయకచవితి కి అందరూ మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలందరూ ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు. అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ ఖైరతాబాద్ వినాయక విగ్రహాన్ని మించిన ఎత్తులో మట్టి తో వినాయక విగ్రహం తయారు చేయటం చాలా గొప్ప విషయమన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా మట్టితో మహా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తున్నందుకు దూండి గణేష సేవాసమితికి అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, దూండి గణేష సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దూండీ రాకేష్ మాట్లాడుతూ గతంలో 63 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేయగా, గత నాలుగేళ్లుగా 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహాన్నిఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం త్వరగా పూర్తిగా ఆ అభివృద్ధిను ప్రజలందరూ అందుకోవాలనే ఆకాంక్షతో 72 అడుగుల మహామట్టి గణపతి విగ్రహానికి భూమి పూజ శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా వుందన్నారు. అతిధులుగా విచ్చేసిన కేశినేని వెంకట్, సినీనటుడు సుమన్ కి కృతజ్ఞతలు తెలిపారు. మహామట్టి గణపతి పోస్టర్ లాంచ్ కార్యక్రమం త్వరలోనే వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దూండి గణేష సేవాసమితి కమిటీ సభ్యులు గడ్డం రవి, పేర్ల రవి, ముక్తేశ్వరరావు, డి.సుబ్బారావు, చైతన్య, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, డివిజన్ అధ్యక్షులు శివశర్మ, పేరం సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు రేగళ్ల లక్ష్మణరావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తుంది:గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం, ఆకాంక్ష :** సోమవారం మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీలోని వన్నారు హైస్కూల్ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ, ఆధ్వర్యం లో తల్లికి వందనం విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి , మచిలీపట్టణం శాసన సభ్యులు కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.తదనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తుందని అన్నారు , అందులో భాగం గా తల్లికి వందనం విడుదల చేయడం వలన తల్లులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు.ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వం లో జగన్ కుటుంబం లో ఉన్న అందరి పిల్లకి ఇస్తా అని చెప్పి కుటుంబంలో ఒకరికి మాత్రమే అమ్మఒడి ఇచ్చారు అని , కానీ కూటమి ప్రభుత్వంలో చంద్ర బాబు నాయుడు కుటుంబంలోని అందరికి పిల్లలకు తల్లికి వందనం వేశారు అని అన్నారు . ఇంతకు ముందు ప్రభుత్వం 42 లక్షలు విద్యార్థులకి అమ్మఒడి వేసిందని , ప్రస్తుత ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకి 13000 వేలు చొప్పున తల్లి ఖాతా నందు జమ చేసారు అని అన్నారు. సదరు కార్యక్రమం నందు జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , పీత రాము , బొమ్మిడి పెద ఏడుకొండలు, బొలిశెట్టి నాని ,బొమ్మిడి కొండలరావు , కొక్కిలిగడ్డ ప్రభుదాస్ ఈవన యేసు, సేరు ఇమ్మానియేలు , పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు , ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ , MLHP బ్యులా , ANM శ్రీదేవి , ఆస వర్కర్స్ , బుక్ కీపర్లు, అంగన్వాడీ వర్కర్స్ , హైస్కూల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు .

# తల్లికి వందనం అమలుతో ప్రతి ఇంట్లో ఆనందం:ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

- ఇచ్చిన మాటకు కట్టుబడి చిత్తశుద్ధితో పథకం అమలు..
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకం వర్తింప చేసిన ప్రభుత్వం.



**ఏలూరు, ఆకాంక్ష :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకం అమలు చేయడం ద్వారా ప్రతి ఇంట్లో ఆనందాలు వెల్లివిరుస్తున్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చి సరిగ్గా ఎడారి పూర్తయిన శుభ తరుణంలో రాష్ట్రంలోని విద్యార్థుల తల్లులు అందరికీ తమ ప్రభుత్వం కానుక అందిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల హామీల్లో భాగంగా 'సూపర్ 6'లో ఒకటైన 'తల్లికి వందనం' పథకం అమలు అమలు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని ఎంపీ స్వాగతించారు. 'తల్లికి వందనం' పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ప్రభుత్వం రూ.8,700 కోట్లు విడుదల చేసిందని ఎంపీ తెలిపారు. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని ఇచ్చిన మాట యువనేత, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలబెట్టుకున్నారని ఎంపీ స్పష్టం చేశారు. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని తమ ప్రభుత్వం వర్తింప చేసిందని, సుమారు 11 లక్షల మంది వరకు ఉన్న వీరికి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు జమ చేస్తారని ఎంపీ తెలిపారు.తల్లి లేని పిల్లలకు వారి తండ్రికి కానీ, లేదంటే సంరక్షుల ఖాతాలో కానీ డబ్బులు జమ చేస్తారని, అలాగే అనాథలైన పిల్లలకు జిల్లా కలెక్టర్ నిర్ధారించిన తర్వాత పథకం వర్తింప చేయటం జరుగుతుందని ఎంపీ వెల్లడించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకం అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రజలందరికీ కనిపించేలా ప్రదర్శిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. లబ్ధిపొందే విద్యార్థుల్లో బీసీలు 29.82 లక్షల మంది ఎస్సీ విద్యార్థులు 11.76 లక్షల మంది, ఎస్టీ విద్యార్థులు 4.26 లక్షల మంది, మైనారిటీ విద్యార్థులు 66,500 మంది, ఈడబ్ల్యుఎస్ విద్యార్థులు 8.44 లక్షల మంది ఉన్నారని ఎంపీ పేర్కొన్నారు. ఒక బిడ్డ ఉన్నా నలుగురు ఉన్నా అందరికీ తల్లికి వందనం పథకం లబ్ధి చేకూరుతుందని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుని బటన్ నొక్కడం తప్ప చేసిందేమి లేదని, చేసింది గోరంత చెప్పుకుంది కొండంతగా ప్రచారం చేసుకున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఎద్దేవా చేశారు. తల్లికి వందనం పథకంలో తమ ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు విధించలేదని, ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా పథకాన్ని వర్తింప చేసిందని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మాత్రం ఒక్కరికి మాత్రమే పథకం వర్తింపజేసి తల్లులను మోసం చేసిందని ఎంపీ ఆరోపించారు. తమ ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తే, గతంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 42 లక్షల మందికే ఇచ్చిందని, గతం కన్నా 25 లక్షల మంది అదనంగా ఈసారి లబ్ధి పొందుతున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రూ.8,745 కోట్లు ఇస్తే, గతంలో రూ.5,540 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, గత ప్రభుత్వం కంటే రూ.3,205 కోట్లు అదనంగా ఈ పథకం కోసం తమ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎంపీ వివరించారు. అంటే ఈ లెక్కన 5 ఏళ్ల కాలానికి వాళ్లకంటే రూ.16,000 కోట్లు ఎక్కువ ఇస్తున్నామని ఎంపీ తెలిపారు. సంక్షేమం అయినా అభివృద్ధి చేయాలన్నా అది తమ ప్రభుత్వానికే సాధ్యపడుతుందని నిరూపించినట్లు ఎంపీ స్పష్టం చేశారు.

## కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తుంది



**గోపు సత్య నారాయణ మచిలీపట్నం, ఆకాంక్ష :** సోమవారం మచిలీపట్నం మండలం కానూరు పంచాయతీలోని వన్నారు హైస్కూల్ నందు కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు( మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ) గోపు సత్యనారాయణ, ఆధ్వర్యం లో తల్లికి వందనం విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి , మచిలీపట్టణం శాసన సభ్యులు కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.తదనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్ని నెరవేరుస్తుందని అన్నారు , అందులో భాగం గా తల్లికి వందనం విడుదల చేయడం వలన తల్లులు మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేసారు.ఇంతకు ముందు ఉన్న ప్రభుత్వం లో జగన్ కుటుంబం లో ఉన్న అందరి పిల్లకి ఇస్తా అని చెప్పి కుటుంబంలో ఒకరికి మాత్రమే అమ్మఒడి ఇచ్చారు అని , కానీ కూటమి ప్రభుత్వంలో చంద్ర బాబు నాయుడు కుటుంబంలోని అందరికి పిల్లలకు తల్లికి వందనం వేశారు అని అన్నారు . ఇంతకు ముందు ప్రభుత్వం 42 లక్షలు విద్యార్థులకి అమ్మఒడి వేసిందని , ప్రస్తుత ప్రభుత్వం 67,27,164 మంది విద్యార్థులకి 13000 వేలు చొప్పున తల్లి ఖాతా నందు జమ చేసారు అని అన్నారు. సదరు కార్యక్రమం నందు జనసేన పార్టీ ఇంచార్జి దివి మహేష్ , పీత రాము , బొమ్మిడి పెద ఏడుకొండలు, బొలిశెట్టి నాని ,బొమ్మిడి కొండలరావు , కొక్కిలిగడ్డ ప్రభుదాస్ ఈవన యేసు, సేరు ఇమ్మానియేలు , పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు , ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్ , %మీూాూ% బ్యులా , %ూాచీవీ% శ్రీదేవి , ఆస వర్కర్స్ , బుక్ కీపర్లు, అంగన్వాడీ వర్కర్స్ , హైస్కూల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు .

## పిడుగు హరిప్రసాద్ కు ఆహ్వాన పత్రిక అందించిన బండి రామకృష్ణ




**మచిలీపట్నం,ఆకాంక్ష :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్" రాజకీయ కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు (శాసన మండలి విప్) పిడుగు హరిప్రసాద్ ను జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించిన జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్ డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ.అనంతరం పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్పించారని రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు.బండి రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అన్నదాతకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కూటమి ప్రభుత్వ సహకారంతో రైతుల సంక్షేమం కొరకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన నాయకులు ముప్పారాజ,అడప యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మీకోసం - జిల్లా ఎస్పీ ఆర్ .గంగాధరరావు



**మచిలీపట్నం, ఆకాంక్ష :** ప్రజా సమస్యలను చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి నిర్ణీత సమయంలోపల పరిష్కారం అందించే లక్ష్యంగా "మీకోసం" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సామాన్య ప్రజలు రాగా వారందరి యొక్క సమస్యలను అర్జీ రూపంలో స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యకు పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారి సమస్యను విని సంబంధిత పోలీసు అధికారులకు చట్టపరిధిలో పూర్తి విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి నాయుడు ఫిర్యాదుల స్వీకరించారు.

## కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఆధ్వర్యంలో సహకార సంఘాల సిబ్బందికి కంప్యూటరీకరణ శిక్షణ



**విజయవాడ, ఆకాంక్ష :** సోమవారం కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లాలోని 131 సహకార సంఘాల సిబ్బందికి సంఘాల కంప్యూటరీకరణపై శిక్షణా తరగతులను అధికారికంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 425 సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ఇకపై అన్నీ సంఘాలు డిజిటల్ మాధ్యమాల ద్వారా రైతులకు పారదర్శకమైన, వేగవంతమైన మరియు నాణ్యమైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన వాట్సాప్ సేవా కార్యక్రమాలు సహకార సంఘాలకు అనుసంధానించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే గతంలో మీసేవ ద్వారా రైతులకు అందజేస్తున్న వన్ బి, అడంగల్ వంటి భూమి సంబంధిత పత్రాలను భవిష్యత్తులో సహకార సంఘాల ద్వారానే అందించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ జనరల్ మేనేజర్ ఎన్.రంగబాబు, ఆప్కాబ్ సీటీఐ ప్రతినిధి రమణారావు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావుకు అస్వస్థత



**ఆకాంక్ష :** బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావు స్వల్ప అస్వస్థతకు గురై సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు అధిక జ్వరం ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కేటీఆర్ ఏసీబీ విచారణ అనంతరం తెలంగాణ భవన్‌కు వచ్చినప్పుడు, హరీష్ రావు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం సమావేశం మధ్యలోనే అసౌకర్యంగా భావించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కేటీఆర్ కూడా హరీష్ రావును పరామర్శించడానికి ఆసుపత్రికి వెళ్ళనున్నారు. పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ ఎదుర్కొంటున్న ఒత్తిళ్లు దీనికి కారణమై ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. తెలంగాణ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ (భారత్ రాష్ట్ర సమితి) మాజీ మంత్రి, సీనియర్ నాయకులు హరీష్ రావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి ఆయనను తరలించగా.. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. హరీష్ రావు తీవ్ర జ్వరంతో బాధపడుతున్నట్లు వైద్య వర్గాలు వెల్లడించాయి. ఈ పరిణామం బీఆర్ఎస్ పార్టీలో.. రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) విచారణ అనంతరం చోటుచేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

### అస్వస్థతకు దారితీసిన పరిణామాలు..

కేటీఆర్ ఏసీబీ విచారణ పూర్తి చేసుకున్న తర్వాత నేరుగా తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు స్వయంగా కేటీఆర్‌కు సాదర స్వాగతం పలికారు. కేటీఆర్‌ను దగ్గరికి తీసుకుని ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం జరిగిన పార్టీ సమావేశంలో హరీష్ రావు కూడా పాల్గొన్నారు. అయితే.. సమావేశం మధ్యలోనే ఆయన కొంత అసౌకర్యంగా కనిపించి, అక్కడి నుంచి నిష్క్రమించినట్లు సమాచారం. ఈ పరిణామాల అనంతరం హరీష్ రావు అస్వస్థతకు గురవడం.. అధిక జ్వరంతో ఆసుపత్రిలో చేరడం పార్టీ వర్గాల్లో ఆందోళన కలిగించింది. కేటీఆర్ కూడా హరీష్ రావును పరామర్శించడానికి కిమ్స్ ఆసుపత్రికి వెళ్ళనున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం.. అధిక పని ఒత్తిడి, ఇటీవల పార్టీ ఎదుర్కొంటున్న సవాళ్లు, కేటీఆర్ విచారణ వంటి అంశాలు హరీష్ రావు ఆరోగ్యంపై ప్రభావం చూపాయా అనే కోణంలోనూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కిమ్స్ ఆసుపత్రి, రాష్ట్రంలోని ప్రముఖ వైద్య కేంద్రాలలో ఒకటిగా పరిగణించబడుతుంది.. ఇక్కడ హరీష్ రావుకు అత్యుత్తమ వైద్య సేవలు అందుతాయి. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోవడం, పలు రకాల ఆరోపణలను ఎదుర్కొంటున్న తరుణంలో సీనియర్ నాయకుడి అస్వస్థత పార్టీ శ్రేణుల్లో మరింత ఆందోళన కలిగించింది. నాయకుల ఆరోగ్యం పట్ల పార్టీ కేడర్, అభిమానులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, ప్రస్తుతం ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. ఈ పరివర్తన క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు రకాల ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారు. కేటీఆర్ ఏసీబీ విచారణ, హరీష్ రావు అస్వస్థత వంటి పరిణామాలు పార్టీకి మరింత సవాలుగా మారాయి. నాయకుల వ్యక్తిగత ఆరోగ్యానికి, పార్టీ భవిష్యత్తుకు మధ్య ఉన్న సంబంధంపై రాజకీయ విశ్లేషకులు దృష్టి సారించారు. పార్టీని బలోపేతం చేయడానికి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటడానికి బీఆర్ఎస్ వ్యూహరచన చేస్తున్న తరుణంలో.. సీనియర్ నాయకుల ఆరోగ్యంపై ఆందోళనలు పార్టీ కార్యకలాపాలపై ప్రభావం చూపవచ్చు. హరీష్ రావు త్వరగా కోలుకొని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ప్రజా జీవితంలో నాయకులు ఎదుర్కొనే ఒత్తిడి, దాని ప్రభావం వారి ఆరోగ్యంపై ఎలా ఉంటుందో ఈ సంఘటన మరోసారి గుర్తు చేస్తుంది.

# ఫలితాలిస్తున్న స్కిల్ యూనివర్సిటీ పనితీరు..

## 10లో 8 మందికి జాబ్స్.. శిక్షణ పొందిన వెంటనే ఉద్యోగంలోకి..



**తెలంగాణ ఆకాంక్ష :** తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తోంది. ఇక్కడి శిక్షణ పొందిన వారిలో 80 శాతం మందికి ఉద్యోగాలు లభించాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. బషీర్‌బాగ్‌లో జరిగిన జాబ్ మేళాను కేంద్ర మంత్రి జయంత్ చౌదరితో కలిసి ఆయన ప్రారంభించారు. తెలంగాణను 'స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబల్'గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని శ్రీధర్ బాబు అన్నారు. యువతలో ప్రతిభ పుష్కలంగా ఉందని.. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధికి కేంద్రంతో కలిసి పనిచేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉంది. ఫలితాలు ఇస్తున్న స్కిల్ యూనివర్సిటీ పనితీరు. తెలంగాణ రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధిలో వినూత్న మార్గాలను చూపుతూ.. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఉద్యోగావకాశాల కల్పనలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలో శిక్షణ పూర్తి చేసుకున్న వారిలో దాదాపు 80 శాతం మందికి ఉద్యోగాలు లభించాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తంచేశారు. బషీర్‌బాగ్‌లోని పీజీ లా కళాశాలలో సోమవారం నిర్వహించిన బృహత్తర జాబ్/స్కిల్ అండ్ లోన్ మేళా కార్యక్రమాన్ని కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి జయంత్ చౌదరి, మంత్రి శ్రీధర్ బాబు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణను 'ప్రపంచానికి నైపుణ్య రాజధానిగా' (స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబల్) తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని వెల్లడించారు.

### ఉపాధి కల్పనలో దారి..

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ సాధిస్తున్న 80 శాతం ప్లేస్‌మెంట్ రేటు రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి రంగంలో ఒక నూతన అధ్యాయాన్ని సూచిస్తుంది. విద్యార్థులకు కేవలం సైద్ధాంతిక పరిజ్ఞానం మాత్రమే కాకుండా.. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం ఈ విశ్వవిద్యాలయం యొక్క ప్రధాన లక్ష్యం. పరిశ్రమలు ఆశించే నైపుణ్యాలకు, విద్యా సంస్థలు అందిస్తున్న శిక్షణకు మధ్య ఉన్న అంతరాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా గుర్తించిందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని పోయే తమ ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధిలో పరిశ్రమలు, నిపుణులను భాగస్వామ్యం చేస్తోందని తెలిపారు. వారి తోడ్పాటుతోనే స్కిల్ యూనివర్సిటీలో కోర్సులకు రూపకల్పన చేస్తున్నామని, ఇక్కడి శిక్షణ పొందిన యువతకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు దక్కడం ఈ సమ్మిళిత విధానానికి నిదర్శనమని ఆయన వివరించారు. ఈ ప్రణాళికాబద్ధమైన విధానం ద్వారా విద్యార్థులు కేవలం పట్టాలు పొందడం కాకుండా.. వాస్తవ ప్రపంచ అవసరాలకు తగ్గట్టుగా తమను తాము సన్నద్ధం చేసుకోగలుగుతున్నారు. ఇది వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వడమే కాకుండా.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుంది.

### తెలంగాణ విజన్..

మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ యువతలో అపారమైన ప్రతిభ ఉందని చెప్పారు. మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా అందరూ తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. 'టెక్నాలజీ సహాయంతో కొత్త నైపుణ్యాలను నేర్చుకునేందుకు నిరంతరం ప్రయత్నించాలి. ఓటమికి నిరుత్సాహం చెందకుండా, లక్ష్యాన్ని చేరుకునే వరకు కృషి చేస్తూనే ఉండాలి' అని యువతకు ఆయన విలువైన సూచనలిచ్చారు. నిరంతర అభ్యాసం, పట్టుదలే విజయానికి రహస్యమని ఆయన ఉద్బోధించారు. ఈ మెగా జాబ్ మేళా వంటి కార్యక్రమాలు యువతకు ఒకే వేదికపై అనేక అవకాశాలను అందిస్తాయి. కేవలం ఉద్యోగావకాశాలు మాత్రమే కాకుండా.. వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల గురించి, స్వయం ఉపాధి కోసం లభించే రుణ సౌకర్యాల గురించి కూడా అవగాహన కల్పిస్తారు. నిరుద్యోగ యువతకు సరైన మార్గదర్శకత్వం, తగిన నైపుణ్యాలను అందిస్తే.. వారు స్వయం సమృద్ధి సాధించి, సమాజానికి విలువైన సేవలను అందించగలరనేది ప్రభుత్వ విశ్వాసం. కార్యక్రమం సందర్భంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సందర్శించాలని కేంద్ర మంత్రి జయంత్ చౌదరిని మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. నైపుణ్యాభివృద్ధి రంగంలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# నేడు తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే?

**ఆకాంక్ష :** మహిళలు ఎక్కువగా ఇష్టపడేదాంట్లో ఏదైనా ఉన్నదా అంటే అది బంగారమే. మగువల మనసు దోచడంలో బంగారం ముందు స్థానంలో ఉంటుంది. అంతే కాకుండా చిన్న ఫంక్షన్స్ నుంచి పెద్ద పెద్ద శుభకార్యాల వరకు ఏ వేడుక జరిగినా మహిళలు ఒంటి నిండా బంగారం ధరించడానికికే ఎక్కువ ఆసక్తిచూపుతుంటారు. అంతే కాకుండా ఇంట్లో పెళ్లి జరుగుతుందంటే బంగారం కొనుగోలు చేయడంపైనే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపుతారు. ఇంకొంత మంది అయితే బంగారం కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఇప్పుడు బంగార కొనుగోలు చేయాలంటే చుక్కలు చూడాల్సిన పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. ఎందుకంటే ? రోజు రోజుకు పసిడి ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. కాగా, నేడు మంగళ వారం మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం. ఇంకొంత మంది అయితే బంగారం కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకుంటారు. కానీ ఇప్పుడు బంగార కొనుగోలు చేయాలంటే చుక్కలు చూడాల్సిన పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. ఎందుకంటే ? రోజు రోజుకు పసిడి ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. కాగా, నేడు మంగళ వారం మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి చూద్దాం. నేడు బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే పసిడి ధర కాస్త తగ్గింది.జూన్ 17, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,500 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,040గా ఉంది. నేడు బంగారం ప్రియులకు గుడ్ న్యూస్ అనే చెప్పాలి. ఎందుకంటే పసిడి ధర కాస్త తగ్గింది.జూన్ 17, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,500 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.93,040గా ఉంది. జూన్ 16 2025 సోమవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.101,510గా ఉండగా,నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.101,500గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.93,050గా ఉండగా, నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.93,040గా ఉంది. జూన్ 16 2025 సోమవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.101,510గా ఉండగా,నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.101,500గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.93,050గా ఉండగా, నేడు రూ.10 తగ్గడంతో గోల్డ్ రేట్ రూ.93,040గా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.101,500 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది. ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.101,500 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.93,050లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800 లుగా ఉంది. వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500, 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.93,050లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,800 లుగా ఉంది. వరంగల్ జిల్లాలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.101,500, 22 క్యారెట్ల ధర రూ.93,050 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,19,800లుగా ఉంది.

# రైతు వేదికలలో రైతులు మరియు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



**ఆకాంక్ష :** ముఖ్యమంత్రి గారితో పాటు వివిధ శాఖల మంత్రులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు, రాజేంద్రనగర్లో ఉన్నటువంటి వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ఈ యొక్క కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది ఇందులో ముఖ్యంగా మంత్రులందరూ కూడా రైతు భరోసా, రుణమాఫీ మరియు సన్న వడ్లు పండించడం ద్వారా వచ్చే బోనస్ మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది, ముఖ్యమంత్రి గారు రైతు భరోసా కు నిధులను విడుదల చేయడం జరిగింది, ఈ రోజు నుండి తొమ్మిది రోజులలో సాగుకు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా ఇవ్వడం జరుగుతుంది అని ప్రకటించారు. శాంపేట మండలంలో గట్ల కనపర్తి, పెద్దకోడెపాక మరియు శాయంపేట గ్రామాలలో ఉన్నటువంటి రైతు వేదికలలో రైతులు మరియు అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.. పగడాల కాళీ ప్రసాద్ రావు గారి నియోజకవర్గ పర్యటన వివరాలు

ఆత్మకూరు మండల్
1:గూడెపాడ్
2: మల్కాపేట్

పరకాల రూలర్ మండల్
1: హైబోతపల్లి

నడికూడా మండల్
1:నర్సీకాపల్లి



గ్రామాలకు చెందిన వివిధ మృతుల కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ %మీూా ణతీ%. పగడాల కాళీ ప్రసాద్ రావు గారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం అధ్యక్షులు ఉప్పుగాళ్ల శ్రీకాంత్ రెడ్డి పరకాల రూరల్ మండల్ అధ్యక్షులు కసగాని రాజకుమార్ నడికూడా మండల్ అధ్యక్షులు ఎరుకల దివాకర్ మండల పదాధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపురంలో భూభారతి రెవెన్యూ సదస్సు



**హన్మకొండ జూన్ :16న**వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో ఈరోజు హసన్పర్తి మండలం ఎమ్మార్వో చల్ల ప్రసాద్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో సిద్దాపూర్ లోని భూ సమస్యలపై భూమి వారసత్వం, కొనుగోలు పట్టా పాస్ పుస్తకం, భూవిరా సత్, పట్టా మార్పిడి, భూమి సమాన కొలతలు, కొనుగోలు అమ్మకాలు, వంటి సమస్యలపై సుమారు 316 భూ సమస్యల అప్లికేషన్ లు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హసన్పర్తి ఎమ్మార్వో చల్ల ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ రహీం పాష, ఆర్ ఐ ఈసంపల్లి రాజేంద్రప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, వీ ఆర్ ఏలు సాంబయ్య,ప్రవీణ్, రెవెన్యూ సిబ్బంది. రవళిక, అనూష, రాజు, శ్రావణ్ తదితరులు పాల్గొనడం జరిగింది..

# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



**ఆకాంక్ష :** ఇనగాల చారిటబుల్ ట్రస్టు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు

### క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన నడికుడ మండలంలోని కౌకొండ గ్రామంలో కౌకొండ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఈరోజు ముఖ్య అతిథిగా కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు హాజరై ఫైనల్ మ్యాచ్ లో మొదటి స్థానంలో నిలిచిన మదన్నపేట జట్టుకు ట్రస్టు ద్వారా రూ. 20,016/-, రెండవ స్థానంలో నిలిచిన కౌకొండ జట్టుకు 10,016/- నగదు బహుమతులను ప్రధానం చేశారు.ఈఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుకే క్రీడలను ప్రోత్సహిస్తున్నానని అన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని.. తద్వారా యువత ఆరోగ్యంగా ఉంటారని, యువత క్రీడలపై దృష్టి సారించాలన్నారు. క్రీడల్లో యువత రాణించి రాష్ట్రానికి దేశానికి పేరు తీసుకురావాలన్నారు

# దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ

## 16 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవనుంది

- ఇది నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఒరవడి తెస్తుంది
- బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగా బిజెపి పోటీ
- ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదు?
- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు
- కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్నాం.
- నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు వస్తే, అందరూ స్వాగతం పలుకుతారు.
- కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : దేశంలో జనగణనతో పాటే కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని,16 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ జనగణన 2027 మార్చి 1 నాటికి పూర్తవనుందని సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి తెలిపారు.ఇది నూతన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నూతన ఒరవడి తెస్తుందన్నారు. సోమవారం సాయంత్రం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మార్లడుతూ.జనగణన కోసం 34 లక్షల గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్ష మంది సిబ్బంది పనిచేస్తారు.ఈసారి జనాభా లెక్కల సేకరణ పూర్తిగా డిజిటల్ విధానంలో ఉంటుంది.ప్రతి వ్యక్తి వివరాలు భద్రంగా ఉండేలా అనువైన యాప్ రూపకల్పన జరుగుతోంది.స్వాతంత్ర్యం వచ్చాక మొదటిసారి, బీసీ జనాభా లెక్కల సేకరణ జరుగుతోంది.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాలుగా చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలను, తీసుకున్న నిర్ణయాలను ప్రజలకు వివరించడం కోసం.. పార్టీ చేపట్టిన కార్యక్రమాలు పూర్తిగా విజయవంతమవుతున్నాయి.జూన్ 8%-%18 తేదీల్లో జరిగే కార్యక్రమాలకు ప్రజలు స్వాగతం కుతున్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల (పంచాయతీరాజ్, మున్సిపల్) ఎన్నికలు త్వరలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికలు ఇప్పటికే జరగాల్సి ఉందన్నారు.. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అనేది చాలా ఆలస్యం అయింది. కాంగ్రెస్ పార్టీ 42% బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో హామీ ఇచ్చింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను ముందుగానే ప్రకటించి, పోటీ చేసే అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు సరైన అవగాహనతో ఎన్నికల్లో పాల్గొనేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యస్ఫూర్తికి అనుగుణంగా ఈ ఎన్నికలను నిర్వహించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు..బిజెపి స్థానిక సంస్థల ఎన్నికల్లో స్వతంత్రంగా, సంపూర్ణంగా పాల్గొంటుంది, అన్ని స్థానాల్లో కూడా స్వతంత్రంగా పోటీ చేస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నూతన యువతను ప్రోత్సహిస్తాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో వెయ్యి మంది యువత ముందుకు రావాలని కటించారు.ఆ రకంగా తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతను ప్రోత్సహించే విధంగా, గ్రామీణ ప్రాంతాల్లో వతకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పోటీచేస్తుంది. ఆ దిశలోనే రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రకటించిన తర్వాత.. దానిపై బిజెపి పోలింగ్ బూత్ కమిటీల నుంచి మొదలు స్టేట్ పార్టీ వరకు అన్ని రకాల నిర్ణయం తీసుకుంటుంది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయింది. ఇప్పటికే చాలా ఆలస్యంయింది.స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే దాటిపోయింది. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది.మాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించే పరిస్థితి లేదు. వీధిలైట్లు, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్ పర్యవేక్షణ లేదు.గత పదేళ్లుగా నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు 15వ ఫైనాన్స్ ఆధారంగా నిధులు ఇస్తోంది. మన్రేగా నిధులు కూడా కేంద్రమే ఇస్తోంది.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదు.రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి గత బీఆర్ఎస్ పాలనలో, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ఖర్చు పెట్టలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచుల లేమి కారణంగా ఈరోజు పాలన మరింతగా అటకెక్కింది.రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేయకుండా గ్రామపంచాయితీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించాలని డిమాండ్ చేసారు .కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనంతో ఎన్నికలను వాయిదా వేయడం సరికాదు.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిబింబంగా ఉంటాయి.కానీ, మన రాష్ట్రంలో ప్రతిసారి ఒక తతంగంలా స్థానిక సంస్థల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోంది.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీజేపీ తరపున రాష్ట్ర హైకోర్టుకు కూడా వెళ్లాం.కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రజావ్యతిరేక చర్యలపై సీబీఐ విచారణ జరపాలని సుద్దపూసలా మాట్లాడుతూ ఉత్తరం రాసింది. మరి ఇప్పుడు ఆ మాటలు ఎటిపోయాయి?ఫోన్ ట్యాపింగ్ కేసుపై సీబీఐ విచారణ ఎందుకు అడగటం లేదు?గతంలో ప్రభుత్వం హైకోర్టుకు సూచించినట్లు న్యాయవాదుల ఫోన్లు, అనేక మంది వ్యాపారస్తులు, సినిమా నటులు, ఇతర ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. చివరకు నాతో పాటు బీజేపీ ఆఫీసులో పనిచేసే సిబ్బంది, బీజేపీ నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో పేర్కొనడం జరిగింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో సమగ్ర విచారణ జరిగేలా, దోషులకు శిక్షపడేలా సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర న్యాయస్థానం ఆదేశించాలని కోరుతూ బీజేపీ తరపున పిటిషన్ వేశాం. అందుకు అనుగుణంగా హైకోర్టు తీర్పు వస్తుందని ఆశిస్తున్నాం. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.. పీఎఫ్ఆర్ (ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్) ను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేయాల్సి ఉంది.బనకచర్లపై తెలంగాణ నుంచి లేవనెత్తిన అంశంపై ఇప్పటికే ఏపీ ప్రభుత్వం ఒక నివేదిక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు, సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఇచ్చింది.జల ఒప్పందాలపై విధానాలు, నిబంధనలు, నదులపై ఉన్న గైడ్‌లైన్లు, అనేక రాష్ట్రాల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్న తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ సమగ్రంగా పరిశీలన జరుపుతుంది.సెంట్రల్ వాటర్ కమిషన్ నిర్ణయం తీసుకున్న తర్వాత ఆ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకుంటుంది.ఇంతవరకు ఎవరికీ అన్యాయం జరగలేదు, జరిగే అవకాశం లేదు. తెలంగాణ రాష్ట్రం తరపున రాష్ట్ర ప్రభుత్వం సరైన వాదనలు వినిపించాలి. కొంతమంది దుందుడుకు విధానంతో కేంద్రమంత్రులు ఏం చేస్తున్నారు అంటూ విమర్శలు చేయడం సరికాదు. బీజేపీపై విమర్శలు చేయడం సమంజసం కాదు.రెండు రాష్ట్రాలు %-% నీటి పంపకాలు, వరద జలాల విషయంలో ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు తప్పకుండా ఆ రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి పరిష్కారం చేయడం జరుగుతుంది.ఇప్పటివరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి ఎటువంటి సమాచార మార్పిడి జరగలేదు. ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించుకోవాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ప్రజల హక్కులను కాపాడే విషయంలో, రాష్ట్రానికి న్యాయం జరగేలా చర్యలు తీసుకునేలా కేంద్ర జలశక్తి మంత్రికి ఉత్తరం రాయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇంతకుముందు డిమాండ్ చేశాను.కావున ఈ విషయంలో ఉత్తరం రాయడంతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ద్వారా ఏపీ ముఖ్యమంత్రిని తెలంగాణ ముఖ్యమంత్రి పిలిచి మాట్లాడేలా ఇనిషియేటివ్ తీసుకోవాలి. సమస్యలను పరిష్కరించుకోవాలి.గతంలో కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభిస్తున్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ %-%"రెండు తెలుగు రాష్ట్రాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. భేషజాలు లేవు. బేసిన్ల గొడవ లేదు. అపోహలు లేవు. వివాదాలు అక్కర్లేదు. వివాదాలే కావాలంటే మరో తరానికి కూడా మనం నీళ్లు ఇవ్వలేము" అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా ఆలోచించరు. ప్రజలు నమ్మి మాకు ఓటేశారు. వారికి మేలు చేయడమే మా బాధ్యత. రెండు రాష్ట్రాలు కలిసి నడిచినప్పుడే ప్రగతి సాధ్యమవుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించి అనేక విషయాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పూర్తి అవగాహనతో, పరిస్థితిని సంపూర్ణంగా అర్థం చేసుకుంటూ, రెండు రాష్ట్రాల ప్రజలే మనవారన్న భావనతో ముందుకు సాగాలని కేసీఆర్ అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో గోదావరి నది పరివాహక ప్రాంతంలోని ముఖ్యమంత్రులు కలిసి పాల్గొనడం మంచి సంకేతాన్ని ఇచ్చిందని అప్పట్లో కేసీఆర్ చెప్పారు. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీ ముందుకు సాగాలి.గతంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి మూడు టీఎంసీల నీరు తన్నుకు పోతున్న సమయంలో కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉండిపోయి స్పందించలేదు. కానీ ప్రతీదానికీ బీజేపీని విమర్శించడం కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీలకు అలవాటుగా మారింది. ప్రజలకు న్యాయం చేయకుండా, చేతులు దులుపుకునేలా, అవతలి వారిపై రాళ్లు వేస్తూ బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నం ఈ రెండు పార్టీలూ స్తున్నాయి.ఇప్పటికైనా అందరం కలిసి, తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే విషయంలో గత మార్గదర్శకాలను నుసరించాలి.కాళేశ్వరం విషయంలో అప్పుడు, ఇప్పుడూ బీజేపీ ఒకే మాట చెబుతోంది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దోపిడీ జరిగింది. ఆర్థికంగా, సాంకేతికంగా ఈ ప్రాజెక్టు సాధ్యసాధ్యాల పరంగా అనేక అనుమానాలు ఉన్నాయని తెలంగాణ ఇరిగేషన్ రంగానికి చెందిన నిపుణులే అప్పుడే చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీకి పగుళ్లు రావడంతో ఆ అనుమానాలు వాస్తవమేనని నిరూపితమైంది.బీజేపీ స్టాండ్ ఎప్పటిలానే స్పష్టంగా ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కూడా కాళేశ్వరం అవినీతిపై సీబీఐ దర్యాప్తు కోరాం. ఇప్పుడు కూడా అదే డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. గతంలో సీబీఐ దర్యాప్తు కోరిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక వారి స్టాండ్ ను మార్చుకుంది.నక్సలైట్ల హింస ద్వారా, రక్తపాతం ద్వారా, తుపాకీ గొట్టం ద్వారా సమాజంలో మార్పు రాదు.గతంలో అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, పోలీస్ అధికారులు, నక్సలైట్లు కాల్పులు, ఎన్‌కౌంటర్లలో చనిపోయారు.ఇప్పటికైనా నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు రావాలి. నక్సలైట్లు ఆయుధాలు వదిలి ముందుకు వస్తే, అందరూ స్వాగతం పలుకుతారు. ప్రజాస్వామ్య పద్ధతిలో అనేక పోరాటాలు యవచ్చు.'ఎలిమినేషన్' అనే పేరుతో హింసను కొనసాగించడమంటే అది సమంజసం కాదు.నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికలు బిజెపి ఆఫీసులో తయారు చేస్తున్నారనే బీఆర్ఎస్ విమర్శలు వాస్తవ విరుద్ధమైనవి.రానున్న రోజుల్లో బిజెపి ని అడ్డుకోవాలని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావొద్దని కాంగ్రెస్ హైకమాండ్%-%కేసీఆర్ కుటుంబం కలసి చేసుకున్న ఒప్పందం ప్రకారమే బీఆర్ఎస్%-%కాంగ్రెస్ పార్టీలు కలిసి కుట్ర చేస్తున్నాయి.తెలంగాణలో కాంగ్రెస్%-%బీఆర్ఎస్ పార్టీలు డూప్ ఫైటింగ్ చేస్తున్నాయి."నువ్వు కొట్టినట్లు చెయ్, నేను ఏడ్చినట్లు చేస్తా" అన్నట్లు వ్యవహరిస్తున్నాయి.ఈ రెండు పార్టీల నిజ స్వరూపాన్ని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు. అందుకే గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు కర్చుకాల్చి వాత పెట్టారు.మెడికల్ కాలేజీలకు దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం గత ముఖ్యమంత్రికి ప్రొఫార్మా పంపింది.అయితే ప్రొఫార్మా నింపకుండా దరఖాస్తు చేయలేదు.కేంద్ర ప్రభుత్వం వచ్చిన దరఖాస్తులను ప్రాసెస్ చేసి ఆయా రాష్ట్రాలకు మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది.కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో దరఖాస్తు చేయలేదు.ఇప్పుడేమో మెడికల్ కాలేజీలు తెలంగాణకు ఇవ్వలేదంటూ విమర్శిస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ కాలేజీలలో, ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదు. కనీస వసతులు లేకుండా వైద్య విద్యార్థులకు విద్య ఎలా అందుబాటులోకి స్తుంది?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆసుపత్రుల్లో కనీసం కొత్త కుర్చీలు, బెంచీలు డాకల్పించలేదు.సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిని అనేక సంవత్సరాలుగా పర్యవేక్షణ చేస్తున్నం. ఇటీవలే ఈ హాస్పిటల్ కు 'బెస్ట్ హాస్పిటల్' అవార్డు వచ్చింది.ఈఎస్ఐ ఆసుపత్రులకు ఇప్పుడు గాంధీ ఆసుపత్రికన్నా ఎక్కువగా ఓపీ పేషెంట్లు వస్తున్నారు. అద్భుతమైన సౌకర్యాలతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.

## ఆలయ సమీపంలోని లింగానికి పూజలు:కాస్త పక్కన చూడగా



మేడ్చల్ ఆకాంక్ష: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయం వెనుక భాగంలో గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన చోటుచేసుకుంది. అక్కడ లభ్యమైన మట్టి కుండ, ఎర్రని గుడ్డ, పసుపు వంటి పూజా సామగ్రి స్థానికుల అనుమానాలను రేకెత్తించింది. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపిన ఘటన కలకలం రేపింది. స్థానికుల వివరాల ప్రకారం.. కీసరగుట్టలోని ప్రసిద్ధి చెందిన శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి టెంపుల్ వెనుక భాగంలో ఉన్న లింగాలకుంట వద్ద కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన ఆనవాళ్లు కనిపించాయి. ఆలయానికి సమీపంలో లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఆ తర్వాత తవ్వకాలు చేపట్టినట్లు అనుమానిస్తున్నారు. అక్కడ ఓ మట్టి కుండ, ఎర్రని గుడ్డ, పసుపు, నీళ్ల బాటిల్ వంటి పూజ సామగ్రి లభ్యం కావడంతో ఇది పక్కా గుప్త నిధుల బ్యాచ్ పనే అన్నది గ్రామస్తులు నిర్ధారిస్తున్నారు. శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సాక్షాత్తు శ్రీరామచంద్రుడే ప్రతిష్ఠించారని భక్తులు నమ్ముతారు. కీసరగుట్టకు ఈ తవ్వకాలు కొత్త విషయాలు కావని.. గతంలోనూ ఇలాంటి ఘటనలు జరిగినట్లు స్థానికులు గుర్తుచేశారు. ఇవేవీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా.. తగిన చర్యలు చేపట్టలేదని స్థానికులు వాపోతున్నారు. ఈసారి తవ్వకాలు స్పష్టమైన ఆనవాళ్లను చూపుతున్నందున.. సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అయితే పురాతన దేవాలయాలను గుప్త నిధుల బ్యాచ్ టార్గెట్ చేస్తూ ఉండటంతో హైందవ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వాటి సంరక్షణకు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ సరైన చర్యలు తీసుకోవాలంటున్నారు.

## తెలంగాణ రైతులకు గుడ్?న్యూస్..



తెలంగాణ : తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో వర్షకాలం సాగుకోసం రైతన్నలకు అందించే రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. రైతును రాజుగా చేయడమే కాదు, వ్యవసాయాన్ని పండగ చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని రైతులకు వర్షకాలంలో పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులను విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలలో రైతు భరోసా ఒకటి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకం రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద ఏడాదికి రూ.12వేలు రెండు విడతలుగా అందజేస్తుంది. ఒక్కో విడతో రూ.6వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ క్రమంలోనే వర్షాకాలం సాగుకు సంబంధించి రైతులకు అందించాల్సిన పెట్టబడి సాయాన్ని సోమవారం తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆన్‌లైన్‌లో బటన్ నొక్కి రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. రాబోయే 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ తొలి విడతగా రెండు ఎకరాల వరకు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం నిధులు జమ చేసింది. రైతులందరి ఖాతాలలోకి ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా నిధుల వేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 41.25 లక్షల మంది రైతులకు సంబంధించిన 39.16 లక్షల ఎకరాలకు గాను రూ. 2349.83 కోట్ల రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రానున్న 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను 70,11,984 మంది రైతుల అకౌంట్లలో జమ చేయనున్నట్టు తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రైతును రాజుగా చేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండగా చేయడమే ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే పాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులు ఎప్పుడూ రాజులేనన్నారు.

## మాజీ మంత్రి హరీష్‌రావుకు అస్వస్థత:కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స



తెలంగాణ ఆకాంక్ష : తెలంగాణ మాజీ మంత్రి హరీష్ రావు అనారోగ్యంతో బేగంపేటలోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశం మధ్యలోనే హరీష్ రావుకు అస్వస్థత కలగడంతో.. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చెబుతున్న వివరాల ప్రకారం హరీష్ రావుకు తీవ్ర జ్వరంతో పాటు ఒత్తిడి కారణంగా అస్వస్థత కలిగినట్లు భావిస్తున్నారు. హరీష్ రావు అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. హై ఫీవర్‌తో అస్వస్థతకు గురైన హరీష్‌రావు బేగంపేట కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కేటీఆర్ సమావేశం మధ్యలోనే హరీష్‌రావు అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పరిస్థితిని డాక్టర్లు పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని.. పార్టీ శ్రేణులు ఆందోళన చెందవద్దని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

# అట్టహాసంగా హాసన్పర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమం



**హన్మకొండ జిలా తేది:-16-06-2025 :** పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా నేడు హాసన్పర్తి మండల పరిధి లోని మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట, సీతానాగారం, నాగారం, సుధనపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లె, హరిచంద్రనాయక్ తండా, బైరానపల్లి గ్రామాల లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు బట్టలు పెట్టి ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....

### ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వేల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 12వేల పైగా మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని, మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు ఎవరికి ఒక న్యాయ పైసా ఇవ్వదు ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వాళ్ళ జైలుకు పంపిస్తా అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి హాసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, యూత్ కాంగ్రెస్ నాయకులు గొర్రె దేవేందర్, జట్టీ యుగేందర్, సౌరం చరణ్, నితిన్ రెడ్డి, పలు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...



# ఇన్నాళ్లు ఇలాంటి సమోసాలు తింటున్నామా



**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని హోటళ్లు, స్వీట్ షాపుల్లో కల్తీ ఆహారం, నాణ్యతలేని పదార్థాల సమస్య తీవ్రమవుతోంది. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. జూన్ 14న, గోల్కొండ ఫోర్ట్ సమీపంలో నిబంధనలు పాటించని ఓ సమోసా తయారీ కేంద్రాన్ని %+ఎవీజ% సీజ్ చేసింది. లైసెన్స్ లేకపోవడం, అపరిశుభ్ర వాతావరణం, కల్తీ పదార్థాల వాడకం గుర్తించారు. ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్న ఈ ధోరణిపై ఆందోళనలు పెరుగుతున్నాయి. అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. హైదరాబాద్ మహానగరంలో కల్తీ ఆహారం, నాణ్యత లేని వంటకాల వల్ల ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతోంది. ఎక్కడ చూసినా ఇష్టారీతిగా నడుస్తున్న హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, చిన్నపాటి ఆహార విక్రయ కేంద్రాలలో కల్తీ పదార్థాల కలకలం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆహార భద్రత అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నా.. నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారి సంఖ్య తగ్గడం లేదు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని ఫుడ్ సేఫ్టీ అధికారులు తమ తనిఖీలను మరింత విస్తృతం చేశారు. ఇప్పటివరకు రెస్టారెంట్లు, హోటళ్లపై దృష్టి సారించిన అధికారులు, ఇప్పుడు స్వీట్ షాపులు, చిన్న హోటళ్లు, సమోసాలు, స్నాక్స్ సెంటర్లపై కూడా ఉక్కుపాదం మోపుతున్నారు.

### గోల్కొండలో సమోసా సెంటర్ సీజ్ ..

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (%+ఎవీజ%) ఆధ్వర్యంలోని ఫుడ్ సేఫ్టీ విభాగం గోల్కొండలోని ఒక సమోసా సెంటర్‌ను సీజ్ చేసింది. గోల్కొండ ఫోర్ట్ సమీపంలో.. నిబంధనలకు విరుద్ధంగా, అపరిశుభ్ర వాతావరణంలో ఈ సమోసాల తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. బడా బజార్ ప్రాంతంలో గత కొన్నేళ్లుగా ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే నిర్వాహకులు సమోసాలను తయారు చేస్తున్నారు. దీంతో స్థానిక ప్రజల నుంచి %+ఎవీజ%కి అనేక ఫిర్యాదులు అందాయి. కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఎలాంటి లైసెన్స్ లేకుండా, అపరిశుభ్రమైన వాతావరణంలో సమోసాల తయారీ జరుగుతున్నట్లు కనుగొన్నారు. అంతేకాకుండా, సమోసాల తయారీకి కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాలను వాడుతున్నట్లు గుర్తించారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇలాంటి కేంద్రాలను గుర్తించి సీజ్ చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

### నగరంలో ఆహార భద్రత..


ఇటీవలి కాలంలో హైదరాబాద్ నగరంలో బయట ఏం తినాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సి వస్తోంది. ఏ ఆహారంలో ఏ పదార్థాలు కలుపుతున్నారో, ఎలాంటి రసాయనాలను వాడుతున్నారో తెలిస్తే వాటిని తినలేం. వాటి తయారీ విధానాలు, అపరిశుభ్రత చూస్తేనే వాంతులు వచ్చేలా ఉంటాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచుగా జరుపుతున్న తనిఖీల్లో వెల్లడవుతున్న విషయాలు ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఆహార రంగుల మితిమీరిన వాడకం, గడువు ముగిసిన ఆహార ఉత్పత్తులు, నిల్వ ఉంచిన పదార్థాలు, కల్తీ నూనెలు, మరియు అపరిశుభ్రమైన నీటి వాడకం వంటివి ప్రధాన సమస్యలు. ఇవి జీర్ణకోశ సమస్యల నుంచి తీవ్రమైన అనారోగ్యాలకు, విషాహారానికి దారితీస్తున్నాయి. ఆహార భద్రత ప్రమాణాల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటానికి, అధికారులు నిరంతర తనిఖీలు చేపట్టడమే కాకుండా, కఠినమైన శిక్షలు అమలు చేయాలి. వినియోగదారులు కూడా తమకు అనుమానం వచ్చినప్పుడు వెంటనే ఫిర్యాదు చేయడానికి వెనుకాడకూడదు. నాణ్యత ప్రమాణాలను పాటించని దుకాణాలు, హోటళ్లపై చర్యలు తీసుకోవడం ద్వారానే ప్రజలు సురక్షితమైన ఆహారాన్ని పొందగలుగుతారు. అంతేకాకుండా, ఆహార భద్రత, పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించడం కూడా అత్యంత అవశ్యకం.

# మల్టీ లెవల్ కార్ పార్కింగ్ వచ్చేసింది..

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్కు వద్ద నూతన మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ పది రోజుల ట్రయల్ రన్ ప్రారంభించింది. కొరియన్ టెక్నాలజీతో నిర్మితమైన ఈ కాంప్లెక్స్ 72 కార్లను నిలిపే సామర్థ్యం కలిగి ఉంది. ఇది బంజారాహిల్స్ వంటి రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్యను తగ్గిస్తుంది. ఆటోమేటెడ్ వ్యవస్థలు వాహనాలను వేగంగా.. సమర్థవంతంగా పార్క్ చేస్తాయి. ఈ సదుపాయం కేవలం పార్కు సందర్శకులకు మాత్రమే కాకుండా.. పరిసర ప్రాంతాల వాణిజ్య కార్యకలాపాలకు కూడా సౌలభ్యం అందిస్తుంది. ఇది ట్రాఫిక్ రద్దీని నియంత్రించి, నగర మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడుతుంది. హైదరాబాద్ నగరంలో ముఖ్యంగా బంజారాహిల్స్ వంటి రద్దీ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ఈ సవాలుకు పరిష్కారంగా.. కేబీఆర్ పార్కు (కాసు బ్రహ్మానంద రెడ్డి జాతీయ వనం) వద్ద ఒక అత్యాధునిక మల్టీ-లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి వచ్చింది. కొరియన్ టెక్నాలజీతో నిర్మించిన ఈ పార్కింగ్ సదుపాయం.. 72 కార్లను నిలిపే సామర్థ్యంతో, పది రోజుల పాటు ట్రయల్ రన్ ప్రారంభించింది. ఇది నగరంలో పార్కింగ్ ఇబ్బందులకు గణనీయమైన ఉపశమనం అందించనుందని భావిస్తున్నారు. ఈ నూతన మల్టీ-లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ ప్రత్యేకత ఏంటంటే.. దానిలో ఉపయోగించిన కొరియన్ టెక్నాలజీనే. ఇది తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలను నిలిపేందుకు వీలు కల్పిస్తుంది. ఆటోమేటెడ్ వ్యవస్థలు, సెన్సార్లు, లిఫ్టుల సహాయంతో వాహనాలను వేగంగా.. సమర్థవంతంగా పై అంతస్తులలోకి లేదా కింది అంతస్తులలోకి తరలించవచ్చు. ఇది సంప్రదాయ పార్కింగ్ పద్ధతుల కంటే ఎంతో వేగవంతమైనది. వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉంటుంది. వాహనాన్ని పార్కింగ్ చేయడంలో పట్టే సమయం కూడా తగ్గుతుంది. ఇది రద్దీని నియంత్రించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. 72 కార్ల సామర్థ్యం కేబీఆర్ పార్కు సందర్శకులకు, అలాగే చుట్టుపక్కల వాణిజ్య సముదాయాలు, కార్యాలయాలకు వచ్చే వారికి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పది రోజుల ట్రయల్ రన్ తర్వాత, దీన్ని ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ట్రయల్ రన్‌లో సాంకేతిక అంశాలను సరిచూసి, ఎలాంటి లోపాలు లేకుండా చూస్తారు.

### పార్కింగ్ సమస్యకు పరిష్కారం..

హైదరాబాద్, దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో ఒకటి. ఇక్కడ వాహనాల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ముఖ్యంగా బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వంటి ప్రాంతాల్లో.. కేబీఆర్ పార్కు, వాణిజ్య సముదాయాలు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు ఉండటం వల్ల పార్కింగ్ స్థలం కొరత తీవ్రంగా ఉంది. చాలాసార్లు వాహనదారులు తమ కార్లను రోడ్డు పక్కన నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇరుకైన రోడ్లు, స్థల లభ్యత లేకపోవడం మల్టీ లెవెల్ పార్కింగ్ అవసరాన్ని మరింత పెంచుతోంది. ఈ నూతన పార్కింగ్ కాంప్లెక్స్ ఈ సమస్యకు ఒక వినూత్న పరిష్కారం కానుంది. ఇది కేబీఆర్ పార్కుకు వచ్చే సందర్శకులకు, ఉదయం నడకకు వచ్చేవారికి.. అలాగే పరిసర ప్రాంతాల్లోని వ్యాపారాలకు వచ్చే వారికి ఎంతో సౌలభ్యం కల్పిస్తుంది. దీనివల్ల రోడ్లపై పార్కింగ్ తగ్గడంతో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. అంతే కాకుండా పాదచారులకు, ఇతర వాహనదారులకు మెరుగైన వాతావరణం ఏర్పడుతుంది. భవిష్యత్తులో హైదరాబాద్‌లోని ఇతర రద్దీ ప్రాంతాల్లో కూడా ఇలాంటి మల్టీ లెవెల్ పార్కింగ్ సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడంతో.. నగరంలోని మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి సాంకేతికతను వినియోగించి, పార్కింగ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా అడుగులు పడనున్నాయి.



# హోమియో వైద్యుడ్ని పరామర్శించిన వన్నాల!




**హన్మకొండ,జూన్ 16:-** ప్రముఖ హోమియో వైద్యుడు,ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ను వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు,వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ పూర్వ చైర్మన్ సాంబారి సమ్మారావు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత సోమవారం పరామర్శించారు.హోమియో వైద్యుడు పరికిపండ్ల అశోక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.కాగా హన్మకొండలోని ఏకశిళ హాస్పిటల్లో ఎమర్జెన్సీ చికిత్స పొందుతున్న పరికిపండ్ల అశోక్ ను వన్నాల శ్రీరాములు,సాంబారి సమ్మారావు, వేముల సదానందం నేతలు పరామర్శించారు.రోడ్డు ప్రమాదానికి గురైన కారణాలను వారు అడిగి తెలుసుకున్నారు.వీలైనంత త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.గత రెండు రోజుల క్రితమే ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ రజతోత్సవాన్ని పురస్కరించుకుని గోడ పోస్టర్ను హైదరాబాద్లో సాంబారి సమ్మారావు, వేముల సదానందం నేతలు గోడ పోస్టర్ ను అవిష్కరించడం గమనార్హం!



పరకాల మున్సిపాలిటీ ఒకటో వార్డు బొడ్రాయి ఏరియాలోని పెద్దలు ఎండి. అబేదాబేగం గారిని మరియు పావుశెట్టి. వెంకట నరసమ్మ గారిని వారి ఇంటి వద్దకు వెళ్లి కలిసి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుంటున్న మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన : ఎంపీ రవిచంద్ర



**ఆకాంక్ష :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు అమీనా మహ్విన్-మహ్మద్ అద్నాన్ ఫరాజ్ లకు శుభాకాంక్షలు తెలిపారు, ఆశీస్సులు అందజేశారు.అల్హాజ్ మహ్మద్ ఖుర్షీద్ ఏకైక కుమార్తె అమీనా మహ్విన్ నిఖా (పెళ్లి)మహ్మద్ రఫీఖ్ కుమారుడు అద్నాన్ ఫరాజ్ తో శుక్రవారం రాత్రి వరంగల్ లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా హన్మకొండ హంటర్ రోడ్డులోని కొడమ్ కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన విందుకు ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఆశీర్వదించారు.ఖుర్షీద్,ఆయన సోదరులకు వారి కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# జాగృతి లీడర్లను తయారు చేసుకుంటున్న కవిత !



**తెలంగాణ :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తన పొలిటికల్ లాంచింగ్ భిన్నంగా ఉండేలా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ముందుగా జాగృతిని బలోపేతం చేసుకుంటున్నారు. ప్రతి రోజూ..తెలంగాణ జాగృతి ఆఫీసులో చేరికలు జరుగుతున్నాయి. మరో వైపు కొత్తగా జాగృతిలో ఉండే వారికి ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించారు. లీడర్ అనిపించుకోవాలంటే.. ఎలాంటి లక్షణాలు ఉండాలి, ఎలా ప్రజాపోరాటాలు చేయాలి.. అనే దానిపై ప్రత్యేకమైన శిక్షణా తరగతులను జాగృతి క్యాడర్ కు అందించాలని నిర్ణయించారు. పార్టీలోకి యువతను ఆకర్షించడానికి కవిత వ్యూహాత్మకంగా ముందడుగు వేస్తున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ తోసంబంధం లేకుండా కవిత జాగృతిని బలోపేతం చేసుకుని జాగృతి పేరుతోనే కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొ నడం లేదు. కానీ మా పార్టీ బీఆర్ఎస్ అంటున్నారు. కేటీఆర్ ను కూడా మా వర్కింగ్ ప్రెసిడెంట్ అంటున్నారు. బీఆర్ఎస్ లో ప్రాధాన్యం లేకపోవడం వల్ల .. పార్టీ కార్యక్రమాలకు పిలవకపోవడం వల్ల కవిత సొంత రాజకీయాలు చేస్తున్నారు. ఈ అంశంపై కేసీఆర్ కు అసంతృప్తి ఉన్నా కవిత తగ్గడం లేదు. ఫామ్ హౌస్ కు వెళ్లినా కేసీఆర్ మాట్లాలడలేదు. దీంతో ఆమెకు కేసీఆర్ మద్దతు లేదని చెబుతున్నారు. కానీ కవితపై చర్యలు తీసుకునే అవకాశం కనిపించడం లేదు. కవిత ఏదైనా సొంత రాజకీయ ప్రకటన చేస్తే అప్పుడు నిర్ణయం తీసుకుంటారని అంచనా వేస్తున్నారు.

# రైలు నుంచి జారి పడి ఇద్దరు మృతి



**తెలంగాణ ఆకాంక్ష:** మంచిర్యాల జిల్లా రేచిని రోడ్ బెల్లంపల్లి రైల్వే స్టేషన్ మధ్య ఆదివారం ఘోరం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే వారి వివరాలు తెలియలేదు. మృతుల వయసు 40%-%45 ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్లను 8712658596, 9490871784, 9949304574 సంప్రదించాలని కోరారు.

# శాంతియుతంగా కలసి మెలసి జీవించాలి

**పులివెందుల జూన్ 16 (ఆకాంక్ష):** ప్రజలందరూ శాంతియుతంగా కలిసి మెలిసి జీవించాలని సిఐ ఎన్.వి రమణ పేర్కొన్నారు. ఎస్పీ అశోక్ కుమార్, డి.ఎస్.పి మురళి నాయక్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఆయన ప్రజలతో మమేకమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అంతేకానీ ఘర్షణలకు దిగరాదన్నారు. పల్లెలు ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణం లో కలిసిమెలిసి జీవించాలన్నారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా .. కుటుంబాలను గుర్తు చేసుకుంటూ పల్లెల్ని ప్రగతి పతం వైపు నడిపించేలా అడుగులు వేయాలన్నారు. సెల్ఫోన్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ఎంతటి ప్రమాదకరమో వారికి సవివరంగా వివరించి చెప్పారు. ప్రజలు పోలీసులు స్నేహభావంతో కలిగి ఉండాలన్నారు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని అర్ధరాత్రి అయినా కూడా అందుబాటులో ఉంటారని నేరుగా తమ సెల్ ఫోన్ కూడా ఫోన్ చేసి సమస్యను తెలుపవచ్చు అన్నారు.